19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 7 నవంబరు 2025 | పేజీలు 8



## ప్రజల కోరిక మేరకే పేరు మార్పు

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో సమగ్ర మార్పులు

అందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెడతాం: మంత్రి స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని బ్లూ మీడియా గుర్తుంచుకోవాలి. క్రెడిట్ చోరీ అని బ్లూ మీడియా

మిగతా 6లో

# మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ కృషి

- రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫారాలు
- మరో 450 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేత
- రూ. 4.75 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన
- 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర చరిత్రలో రాజకీయ రంగులతో సంబంధం లేకుండా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్మ్, బెల్ట్, బ్యాగ్ అందించామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని

మిగతా 8లో





## యువనేతను చూసి.. ఉవ్వెత్తున ఉత్సాహం

టంగుటూరు టోల్‌ప్లాజా మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన ఎంపి మాగుంట, బీఎన్, దామచర్ల సత్య, పార్టీ శ్రేణులు

యువనేతతో జిల్లా నేతల ఆత్మీయ పలకరింపు, విజ్ఞప్తులు

పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్

టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద నాయకులు ఘన స్వాగతం తెలిపారు. గురువారం మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నుండి బయలుదేరి నెల్లూరు జిల్లా కావలిలోని ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు కావలి వెళ్తున్న లోకేష్‌కు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి,


మిగతా 6లో

## ఆర్డీఎస్ పరిశ్రమతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

- రాష్ట్రానికే తలమానికం కానున్న దొనకొండ
- అభివృద్ధి బాధ్యత నాదని చెప్పిన సీఎం చంద్రబాబు
- డిగ్రీ కాలేజ్ నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ
- తుపానులో ప్రజలకు గొట్టిపాటి లక్ష్మి సేవలను అభినందించిన సీఎం
- దొనకొండ అభివృద్ధిపై సీఎం చొరవకు కృతజ్ఞతలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దొనకొండలో ఆర్‌డిఎస్ పరిశ్రమ యుద్ధ ఆయుధాలకు అవసరమైన సామాగ్రిని తయారు చేసే పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీజం వేశారు. దీంతో రాష్ట్రానికి దొనకొండ తలమానికం కానుందని దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

మిగతా 8లో



## లోపరహిత ఓటర్ల జాబితాను రూపొందించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: లోపరహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్‌తో పాటు డీఆర్వో బి.చిన ఓబులేసు, ఈఆర్వోలు, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను సీఈవో వివేక్ యాదవ్

మిగతా 6లో

## కార్తీకమాస పూజల్లో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు





6లో...

## ఒంగోలుకు హరిత హారం

నేడు ఒకేరోజు ఐదు వేల మొక్కలు నాటేలా ప్రణాళికలు

ఎమ్మెల్యే జనార్ధన్ స్వీయ ఆలోచనతో కార్యరూపం

హాజరుకానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏర్పాట్లలో నిమగ్నమైన నగరపాలకసంస్థ అధికారులు

ఒంగోలు కార్పొరేషన్: మేజర్‌న్యూస్: ఒంగోలుకు హరిత హారం పరచుకోనుంది. రోడ్ల విస్తరణ, రోజురోజుకు పెరుగుతున్న శివారు ప్రాంతాలు, కాలనీలు, పెరుగుతున్న పట్టణ జనాభా నేపథ్యంలో నగరంలో పచ్చదనం కొరవడింది. ఈక్రమంలో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బృహత్తర కార్యక్రమానికి నాంది పలికారు. ఒంగోలు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వీయ ఆలోచనతో కార్యరూపం దాల్చింది. ఈ మేరకు ఒంగోలు నగరంలో శుక్రవారం ఒకే రోజు 5 వేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. పండగ వాతావరణంలో మెగా ట్రీ ప్లాంటేషన్

మిగతా 6లో





## నేడు చీరాలకు జిల్లా ఇంచార్జి మంత్రి రాక: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల: జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలసి శుక్రవారం ఉదయం 10 గంటలకు చీరాల మున్సిపాలిటీ పరిధిలో నూతన అగ్నిమాపక స్టేషన్ నిర్మాణానికి చేయనున్న శంకుస్థాపనలో పాల్గొనున్నారని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వాలీబాల్, లాంగ్ జంప్‌కు ఎంపికైన దినేష్‌రెడ్డి

కర్లపాలెం, మేజర్‌న్యూస్.ఈ నెల 5న గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అండర్-14, అథిలేటిక్స్ పోటీలలో మా విద్యార్థి పి.దినేష్ రెడ్డి లాంగ్ జంప్‌లో ద్వితీయస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సుగుణమణి తెలిపారు. 8 నుంచి 10 వరకు శ్రీకాకుళంలో జిరిగి రాష్ట్రస్థాయి మరియు 6 న వెనిగండ్ల లో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 వాలీ బాల్ సెలెక్షన్స్ లో పాల్గోని , త్వరలో జరగ బోయే రాష్ట్రస్థాయి పోటీలలో దినేష్ రెడ్డి పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయులు సుగుణమణి తెలియజేసారు .పిడి ఎం.మెర్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.




## వాహనాలను అతివేగంగా నడపవద్దు: ఎస్సై

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మోటారు వాహనాలను నడిపేవారు పరిమిత వేగంతో నడపాలని ద్విచక్ర మోటార్ వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర చెప్పారు. ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం కర్లపాలెం కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారు. రవీంద్ర మాట్లాడుతూ కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అవగాహన కల్పించారు. పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని చెప్పారు.



## డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారి

నగరం, మేజర్‌న్యూస్: తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, తక్కువ నీటితో ఒకేసారి పంటలకు డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారి చేసికోవచ్చని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. గురువారం పూడివాడ గ్రామంలో గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో డ్రోన్ ప్రదర్శన, స్ప్రే చేసే విధానం గూర్చి రైతులకు వివరించారు. మామూలు స్ప్రేయర్ కంటే డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే సన్నని ధార పడుతుందని, రైతులు తమ పొలాల్లో డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారి చేయించుకోవాల్సిన వారు తనను కలవాలన్నారు. వరిలో అక్కడక్కడ పాము పొడ తెగులు ఆశించిందని, దీని నివారణకు లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 ఎం.ఎల్. లేదా ప్రోపీకొనుజోల్ ఒక ఎం.ఎల్. వంతున పిచికారి చేసికోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అన్నం సతీష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

బాపట్ల, మేజర్‌న్యూస్:ఇటీవల నెల్లూరు జిల్లా గూడూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన కాపు కులస్తులను కారుతో గుద్ది లక్ష్మీ నాయుడు ను హత్య చేసిన దాడిలో లక్ష్మీ నాయుడు తమ్ముళ్లు పవన్ భార్గవ్ నాయుడులను కూడా చావగొట్టి చనిపోయారని నిర్ధారించుకొని వెళ్లిపోయిన విషయంలో బాధితులకు అండగా మాజీ ఎమ్మెల్సీ అన్న సతీష్ ప్రభాకర్ ఆదేశాలతో పట్టణంలోని కాపు కళ్యాణ్ మండపంలో బాధితునికి గురువారం 50 వేల ఆర్థిక సహాయం అందజేసిన కాపు సేవ సంఘ నాయకులు.

# పేద వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా నష్టపోయిన పేద వర్గాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.తుఫాను కారణంగా నష్టపోయి ఉపాధి కోల్పోయిన పద్మశాలీయ మత్స్యకార కార్మికులకు గురువారం మండలంలోని భట్టిప్రోలు ఐలవరం గ్రామాలలో ఎమ్మెల్యే బాబు నిత్యవసరాలను పంపిణీ చేశారు. భట్టిప్రోలు గ్రామంలోని అద్దేపల్లి లో జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించగా, ఐలవరంలో జరిగిన సభకు గ్రామ పార్టీ అధ్యక్షుడు దీపాల శివప్రసాద్ అధ్యక్ష వహించారు.రెండు చోట్ల జరిగిన సభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విపరీతమైన తుఫాను ను ఎదుర్కోవటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు ఎంతగానో ఉపయోగించిందన్నారు.ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించారన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో రెవెన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు వారు పనిచేశారన్నారు. భట్టిప్రోలు గ్రామంలో 170 మందికి,ఐలవరంలో 616 మంది ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసరాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తుఫాను పునరావాస కేంద్రాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అందించింది అన్నారు. అదేవిధంగా నిత్యవసరాలు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ సిబ్బంది పునరావాస కేంద్రాల్లోకి వచ్చిన వారికి భోజనం వత్తులు కల్పించడంలో విజయం సాధించాలన్నారు. అదే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా రెవెన్యూ సిబ్బందికి అండగా నిలిచారన్నారు. సభకు అధ్యక్ష వహించిన సాయిబాబా మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు నిత్యవసరాలు అందించే విధంగా శాసనసభ్యులు ఆనందబాబు కృషి ఎన లేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్,వైస్ చైర్మన్ లు గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,అమ్మిశెట్టి కిషోర్ లు,తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,ఊసా రాజేష్,మాచర్ల నాగరాజు,తిరువీధుల బాలాజీ,డొక్కు శ్రీనివాసరావు,యడ్ల జయసీలరావు,కుంచె వెంకటేశ్వరరావు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పట్టణంలో 'ప్రతి ఇంటా స్వదేశీ - ఇంటింటా స్వదేశీ'



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాను సారం ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా అద్దంకి పట్టణంలో బంగ్లారోడ్డులో గల నియోజకవర్గ పార్టీ ఆఫీసునందు "ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ " కార్యక్రమ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి శ్రీనివాస రావు పాల్గొన్నారు. నాయకుల చేత ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ ప్రమాణం చేయించి, కరపత్రము లో విషయాలను వివరించడం జరిగింది. అనంతరం అద్దంకి పట్టణంలో 11వ వార్డు మరియు 15వ వార్డులలో తిరిగి స్వదేశీ కరపత్రము మరియు స్టిక్కర్ అందచేసి భారతీయ జనతా పార్టీ తెచ్చిన సంక్షేమ పథ కాల గురించి ప్రతి ఒక్కరి వద్దకు వెళ్ళి వివరించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఇంచార్జ జాగర్లమూడి యలమందరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంచెళ్ళ సుబ్రహ్మణ్యం, కార్యక్రమ పట్టణ కన్వీనర్ కొల్లి కోటేశ్వరరావు, కొంద్రగుంట శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడి పూజా, సద్ది



బాపట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందిరాజు తోట శివాలయంలో మరీదు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వర రావు గురు స్వాముల ఆధ్వర్యంలో గురువారం భక్తి పరవశంతో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం బాపట్ల ఐ న్యూస్ పరిశా వెంకట్ పాల్గొని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి సేవలో తరించారు.ఈ సందర్భంగా పరిశా వెంకట్ స్వయంగా స్వాములందరికీ సద్ది కార్య క్రమం ఏర్పాటు చేసి సేవాభావాన్ని ప్రదర్శిం చారు. పాల్గొన్న స్వాములు ఆయన భక్తిని ప్రశంసించి, అయ్యప్ప స్వామి దయ, దివ్య కృప ఎల్లప్పుడూ వెంకట్ పై ఉండాలని ఆశీర్వదిం చారు.పడి పూజా, సద్ది సేవలతో ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగి, భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నందిరాజుతోట గ్రామ పెద్దలు మరియు అయ్యప్ప భజన భక్తి బృందం పాల్గొన్నారు.

## బాపట్లలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి





బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల వైపు నుండి వస్తున్న లారీ ను సూర్య లంక రోడ్డు వైపు నుండి ఇరువురు ద్విచక్ర వాహనంపై వస్తు అతి వేగంగా లారీ నీ ఢీకొన్న సంఘటన బుధవారం అర్ధ రాత్రి సమయంలో చోటుచేసుకుంది. ఇరువురు అక్కడికక్కడే మృతి వాతపడ్డారు. మృతి చెందిన యువకులు ఇరువురు కూడా గుంటూరు కొరిటిపాడు ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతులు షేక్ రిజ్వాన్ అహ్మద్18 సంవత్సరాలు ఇంటర్ సెకండియర్ విద్యాభ్యాసం చేస్తున్నారు. చింతల యశ్వంత్ ( నాని) 21 సంవత్సరాలు గుంటూరు లోని వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. ఇరు వురు సముద్ర స్థానమును ఆచరించడానికి బాపట్ల సూర్యలంక బీచ్కు వెళ్ళగా, పోలీసులు అనుమతించని కారణంగా తిరుగు ప్రయాణంలో అతివేగంతో లారీని ఢీకొట్టడం జరిగింది. సిసి ఫుటేజీ నిర్ధారణతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన బైక్, లారీని పోలీస్ స్టేషన్ వద్ద ఉంచి విచారణ చేపట్టారు.



## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 12వ స్నాతకోత్సవ ఏర్పాట్లు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో అత్యుత్తమ సాంకేతిక విద్య కేంద్రంగా వర్ధిల్లుతున్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 12వ స్నాదకోత్సవ ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉప్పల్నేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా జరిగే స్నాతకోత్సవ వేడుకలు ఈ సంవత్సరం కూడా వైభవంగా దొరుకుతాయని ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె మధు మూర్తి చైర్మన్ (apsche) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధర్ హాజరవుతారని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు, దొడ్డపనేని వెంకయ్య చౌదరి తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి కోఆర్డినేటర్ నాజర్ షేక్, స్టూడెంట్స్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాథ్స్ హెచ్ ఓ డి డాక్టర్ కె వి ఎల్ ఎన్ ఆచార్యులు.



## డ్రైనేజీ పునరుద్ధరణకు శ్రీకారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: గత రెండు దశాబ్దాలుగా వేటపాలెం పంచాయతీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ప్రజల సమస్యలను గమనించిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కంకణం కట్టుకున్నారు.ఈ నేపథ్యంలో, గురువారం చీరాల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో వేటపాలెం పంచాయతీలో అధికారులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రైనేజీ వ్యవస్థను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాజేష్ బాబు, పంచాయతీ సెక్రటరీ సురేంద్ర, ఆర్డబ్ల్యూసీఈ నాగరాజు, భానుమూర్తి, బాలకృష్ణ, నాగు, కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# 26న నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలి

**బిజెపి కేంద్రపాలనలో అన్నదాత కుదేలు**
**సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల సమావేశంలో నాయకులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికలకు ముందు వాగ్దానాలు ఇవ్వటం, గెలిచిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చి దేశీయ రైతాంగాన్ని మోసం చేయటం కేంద్రంలోని బిజెపికి పరిపాటిగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహించే నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి భవన్లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన నిర్వహించే నిరసన ర్యాలీ జయప్రదానికై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వంటి పలు హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిరోధకాలు ఇచ్చిందని ధ్వజమెత్తారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన మాట తప్పిందన్నారు. హామీ ఇచ్చిన ప్రకారం పంటల మద్దతు ధర చట్టం చేయకపోగా, రద్దు చేసిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల కన్నా ప్రమాదకరమైన విధానాలను రూపొందించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతులు చెరుకూరి వాసు,దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

**రేగులచెలక గ్రామసభలో ఆర్డీవో కేశవర్ధనరెడ్డి**

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక రెవెన్యూకు సంబంధించి వెబ్ ల్యాండ్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించినట్లు కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రేగులచెలక గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రేగులచెలక రెవెన్యూ పరిధిలో భూములకు సంబంధించి సక్రమంగా ఉన్న ఆధారాలను రైతుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా రేగులచెలక రెవెన్యూ పరిధిలో 151మంది రైతులు తమ భూముల యాజమాన్య హక్కు పత్రాలు డాక్యుమెంట్లను ఆర్డీఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రేగులచెలక రెవెన్యూ పరిధిలో రైతులకు ఇబ్బందులు లేకుండా తమభూములకు సంభందించి అందజేసిన దరఖాస్తులు పరిశీలించి జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి నివేదించనున్నట్లు అదేవిధంగా అన్యాక్రాంతమైన భూములను రద్దుచేస్తామని ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ రెవెన్యూ భూములు ఆక్రమించుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ యండి హుస్సేన్, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, ఆర్ఐ సురేంద్రరెడ్డి, విఆర్వోలు, గ్రామ రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



## శివరామపురం సచివాలయాన్ని ఎంపీడీఓ తనిఖీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివ రామపురం గ్రామ సచివాలయంలో ఎంపీడీవో పి.అజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బందిని సర్వేలు వేగవంతం చేయాలనీ, బయో మెట్రిక్ అటెండన్స్ తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం నోట్ చేయాలని చెప్పారు. సిబ్బంది అందరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వివోఏలు బాధ్యతగా పనిచేయాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల వెలుగు డిఆర్డిఏ కార్యాలయంలో వివోఏ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ, డిపిఎం ఫైనాన్స్ కృపారావు, ఐబిఏ పియం ఆదిశేషు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క వివోఏ తప్పనిసరిగా తమ విధులను నిర్వర్తించాలి మొండి బకాయిలను కట్టించాలని తెలిపారు. అదేవిధంగా అనేక అంశాలపై సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ఎం.సుజాత, ఏపీఎం దేవరాజ్, సీసీలు కోటేశ్వరరావు మోహన్‌రావు, అకౌంటెంట్ కుమారి,వివోఎలు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాలకు పాఠశాలల పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో ఈ విద్యా సంవత్సరంలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఉన్నతపాఠశాల దోర్నాల, రవీంద్ర ఉన్నత పాఠశాల, దోర్నాల, వసంత జూనియర్‌కాలేజీ, దోర్నాల పరిక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్ పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల, ఏపీ మోడల్ స్కూల్, మల్లికార్జునపురం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడం జరిగింది. విద్యార్థులందరూ కష్టపడి చదవాలని, మంచి మార్కులతో, 100శాతం పాస్ కావాలని కోరారు. ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిచాలని, సిలబస్ పూర్తిచేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని, రాధాకృష విద్యా మిత్ర కిట్స్‌లను విద్యార్థులందరూ పాఠశాలకు తీసుకోని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం అమలుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసి ఈడి సెక్రటరీ ఎం.శ్రీనివాసులు, ఏపీ మోడల్ స్కూల్ ఏడి గిరి, మార్కాపురం ఉప విద్యాశాఖధికారి శ్రీనివాసరెడ్డి, మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన నరేష్‌రెడ్డి పాఠశాల విద్యార్థిని



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని నరేష్‌రెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఒంగోలులోని పివిఆర్ బాయ్స్ హైస్కూల్లో నిర్వ హించిన ఎస్జీఎఫ్ ఎంపిక ప్రక్రియ లో జిల్లాస్థాయి ద్వితీయ స్థానాన్ని పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా 600 మీటర్స్ రన్నింగ్ లో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.ప్రణవిని పాఠశాల ప్రధానో పాధ్యా యుడు ఎస్ రామకృష్ణారెడ్డి, సిబ్బంది అభినందించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఈనెల 8, 9తేదీలలో శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నట్లు తెలియజేస్తూ, తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ, క్రీడల్లో కూడా పాఠశాల విద్యార్థులు కనపర్చిన ప్రతిభకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రంగస్వామి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 9న మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేక సదస్సు



బాపట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 9న పట్టణంలోని ఎన్జీ హోమ్ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేక సదస్సు నిర్వహిస్తున్నట్లు కమిటీ కో కన్వీనర్లు వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి కొరివి వినయ్‌కుమార్‌ను తెలిపారు. పట్టణం లోని ఎన్జీవోంలో ఏర్పాటు చేసిన గురువారం సమావేశంలో పల్లం రెడ్డి కొరివి వినయ్ కుమార్ ను మాట్లాడుతూ మెడికల్ కళాశాలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తే వైద్య విద్య ఖరీదు అవుతుందని పేదలకు వైద్యం అందుబాటులో ఉండదని విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు కావని, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తారని పేర్కొన్నారు. ఈనెల 9న జరిగే సదస్సులో సిపిఎం కాంగ్రెస్ సిపిఐ వివిధ పౌర సమాజ నేతలు పాల్గొంటారని తెలిపారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సమాజ్వాది పార్టీ అధ్యక్షులు మేధా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ధోనిపూడి దేవరాజు, సిఐటియు నాయకులు మంజుధార్ కాంగ్రెస్ నాయకుల శీలం సాగర్ వారం ఫర్ బెటర్ కార్యదర్శి పి సి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు మంజూరు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయాలకు మరుగుదొడ్లు మంజూరయ్యాయి సంబంధిత పనులకు డిసిఎంసి చైర్మన్ శ్యామలకాశ్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లకు తెలిపారు నిర్మాణ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు రెడ్డి, మండల రైతు అధ్యక్షులు మేనిగా కాశయ్య, టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, చిట్టి నరసింహారావు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘం అసిస్టెంట్లతో సమీక్ష

పొదిలి, మేజర్‌న్యూస్: గ్రామసంఘం అసిస్టెంట్లకు గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో లైవ్లీ ఫుడ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దానం, శ్రీనిధి జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్ లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనిధిలో పారదర్శకత తీసుకురావడానికి ఒక గ్రూపు సభ్యురాలికి లక్ష రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని గ్రూప్ మొత్తం ఎనిమిది లక్షలు లోను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్టేట్ సిఆర్‌పి ఈశ్వరి గ్రామ సంఘ అసిస్టెంట్లకు ఈనారీలకు మన డబ్బులు మన లెక్కల పై శిక్షణ ఇచ్చారు. మన డబ్బులు మన లెక్కలు ద్వారా ప్రతి గ్రూపు సభ్యులు వారు కట్టిన మొత్తము వారు పొదుపు చేసిన మొత్తము వాయిస్ మెసేజ్ ద్వారా వినవచ్చని తెలిపారు. తొలుత శ్రీనిధి పోస్టర్ను ఆవిష్కరించారు. ఏపిఎమ్ గోపాలకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా, సెక్రెటరీ అరుణ, ట్రెజరీ సులోచన, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, దాసు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి: మంత్రి గొట్టిపాటి



## ఎమ్మెల్యే బిఎన్ కలిసిన ఎంపి మాగుంట

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో గురువారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వల్ప అస్వస్థతకు లోను కావడంతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ సందర్భంగా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అయినా బత్తిన ఘనశ్యాం, బెల్లం సత్యం, ఖండే శ్రీనివాసులు, కుప్పా రంగ సాయి, అయ్యన్న, తదితరులు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వెంట పాల్గొన్నారు.



## రైతుబజార్‌లో మ్యెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతు బజారులో తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సతీమణి డాక్టర్ కవిత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు రైతుల వద్ద నుంచి నేరుగా రైతు బజారుకు వచ్చి కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు. స్థానిక రైతు బజారును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో రైతు బజారుకు వచ్చి తాజా కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ రైతు బజారు వలన కూరగాయలు అన్నీ ఒకే చోట లభ్యం కావడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.







బల్లికురవ, మేజర్‌న్యూస్: జీవితంలో ఉన్నత స్థాయి ఎదగాలంటే లక్ష్యం నిర్దేశించుకుని బాగా కష్టపడి చదవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 430 మంది విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివినప్పుడే రాణించగలు గుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారికి అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అదేవిధంగా సమగ్ర శిక్షా అభియాన్ కింద 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భైరవకోనలో ఎమ్మెల్యే ఉగ్ర దంపతుల ప్రత్యేక పూజలు







సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో బుధవారం రాత్రి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శ్రీమతి కవిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థాని క జలపాతం వీక్షించి అనంతరం ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహ కులు(చైర్మన్) ముప్పాళ్ల శ్యామ సుందరరాజు అధ్వర్యంలో అర్చకుల బృందం వేదమ ంత్రాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గలేశ్వర అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని ప్రత్యేక అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఇఓ, చైర్మన్ ఆధ్వర్యంలో అర్చకుల బృందం ఎమ్మెల్యే ఉగ్ర దంపతులను కుటుంబసభ్యులను దేవస్థానం పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కార్తీకపౌర్ణమి సందర్భంగా భైరవకోన తరలివచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించి విజయవంతం చేసిన ఇఓ వంశీకృష్ణారెడ్డి, చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, ఇతర అధికారులు, దేవస్థానం సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలానికి చెందిన మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో భట్టిప్రోలు గ్రామంలోని కట్టా రమణ కు రూ 62,038 లు ,ముంతాజ్ బేగం కు 29,989 లు, కౌతరపు వరప్రసాదరావుకు రూ 15,000 లు,.ఐలవరం గ్రామం లోని మాచర్ల రవీంద్రబాబు కు 84,928 లు,ఈడే శివమల్లేశ్వరి కి రూ 13,350 లు,పల్లెకోన గ్రామంకు చెందిన మచ్చ శ్రీనివాసరావు కు 18,532 లు,రాచూరు గ్రామంకు చెందిన చిలకా ఉజ్వల్ కు 49,883 లు, చిలకా పండు కు 42,878 లు, కఠారు పల్లవి కి రూ 25,655 లు,అల్లముడి గ్రామంకు చెందిన కొల్లూరు వెంకట నాగ పోలేరయ్య కు రూ 42,284 లు, పొట్లూరి రాజ్యలక్ష్మికి రూ 20,000 లు, కన్నెగంటివారిపాలెం గ్రామం కు చెందిన



కన్నెగంటి లక్ష్మీ కి రూ 52,376 లు,వడ్లమూడి జ్వాల నరసింహారావు కు 30,100 లు కలసి మొత్తం రూ 4,87,013 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయి న మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కు రూపంలో శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గురు వారం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నాయ కులు మైనేని మురళీకృష్ణ, వాకా శేషుబాబు, రాయన్న ప్రసాద రావు, ఆళ్ళమూడి వెంకటేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు న్యాయం చేస్తాం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వము కొనుగోలు చేసిన పొగాకు, ఫ్యాక్టరీల యాజమాన్యాలను సమన్వయం చేసుకొని పొగాకు రైతులకు న్యాయం చేస్తామని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.వినోద్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు మార్కుఫెడ్ డియం మరియు పొగాకు ఫ్యాక్టరీల యాజమాన్యం తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము కొనుగోలు చేసిన పొగాకు, ఫ్యాక్టరీల యాజమాన్యం సమన్వయం చేసుకొని పొగాకు రైతులకు న్యాయం చేద్దామని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకును ఫ్యాక్టరీ లలో క్రషరింగ్ చేయుటకు సంబంధించి విధి విధానాలు పై గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలోని పొగాకు ఫ్యాక్టరీ లలో యాజ మాన్యం తో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం లో , డీఎం మార్క్‌ఫెడ్,కారుణశ్రీ, ప్రాజెక్ట్ మేనేజర్, HDBRG టొబాకో ఆపరేషన్స్, విజయవాడ. శేఖర్ ML కో, గణపవరం, తులసీ రామ్ ML & Co, గణపవరం. చంద్ర శేఖర్, ML ఆగ్రో



ప్రొడక్ట్స్ Pvt Ltd, మార్టూరు. శ్రీ రామ కృష్ణ, ITC లిమిటెడ్, ILTD డివిజన్, చీరాల తో పాటుగా వర్చువల్ ద్వారా శ్రీ రంగ భూపతి, వెంకట సాయి టొబా కో థ్రెషర్స్ ప్రైవేట్ లిమిటెడ్, యనమదల. సుబ్బా రావ అలయన్స్ వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పొత్తూరు. శ్రీమతి వాణిశ్రీ, అలయన్స్ వన్ ఇండియా ప్రైవేట్ లిమి టెడ్, పొత్తూరు.శ్రీ వెంకట సుబ్బలః, ప్రీమియర్ టొబాకో ప్యాకర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పొత్తూరు.కె.వి.కె.ఆర్.ఎన్. కిషోర్, ప్రత్యేక అధికారి, ఏపీ మార్క్‌ఫెడ్, విజయవాడ పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రక్షాళన జాబితాపై దృష్టిసారించాలి

**సూర్య ప్రతినిధి బాపట్ల**

ఓటర్ల ప్రక్షాళన జాబితా,రూప కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది.ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్‌ఓలు సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానించాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం: ఎమ్మెల్యే ఇంటూరి

**గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం**

**మహిళలు కోలుకొని ఇంటికి వెళ్లే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం**

**ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌ను చూసేందుకు వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురై ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయం గా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటప డ్డారని జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రమాదంపై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుం బ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు.



## చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద ఆర్థిక సహాయాన్ని అందించిన జాయింట్ కలెక్టర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. ఈ ఘటనలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద గురువారం ఆయన ఆర్థిక సహాయం అందించారు. కంట్లం ఏసుదాసుకు రూ.50 వేలు, కంట్లం రామయ్యకు రూ.25 వేలు, కంట్లం ఎలీసమ్మకు రూ.25 వేలు, కంట్లం ఏసేపుకు రూ.25 వేలు విలువైన బ్యాంకు చెక్కులను ఇచ్చారు. బాధితులకు అందిస్తున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి ఆయన తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యం

**మండల టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఉగ్ర**





సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీతనంగా సేవలు అందిస్తూ అభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని సిఎస్ పురం మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సిఎస్ పురం మండల నూతన టిడిపి కార్యాలయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక చెరువుకట్ట నుండి డిజె శబ్దాలు, బాణసంచా పేలుళ్ల టిడిపి శ్రేణులు ఆనందోత్సాహాలతో పూలవర్షం కురిపించి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి కార్యాలయం టిడిపి శ్రేణులు హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించి అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నట్లు అదేవిధంగా సిఎస్ పురం మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి సిఎస్ పురం పట్టణం గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించినట్లు అందులో భాగంగా బస్టాండు ఆధునీకరణ, సిమెంట్ రహదారుల నిర్మాణంకు ప్రత్యేక నిధులు ముందుగా కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు సమన్వయంగా ఉండి టిడిపి అభివృద్ధి నిరంతరం కృషిచేయాలని ప్రజాసమస్యలను తనదృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు టిడిపిని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాష్ట్రప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, సొసైటీ ఛైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, బత్తుల రవణయ్య(సర్పంచ్), కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), ముప్పాళ్ల నరసింహరాజు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకటకొండయ్య, లాయర్ శ్రీను, బత్తుల వెంకటాద్రి, చావా సుబ్బయ్య, పావలి తిరపతయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, దాసరి మల్లికార్జున, కె.యేసురత్నం, ఆవుల వెంకటేశ్వర్లు, పి.ఖాజా, షేక్ రజ్జాబ్ బ్రదర్స్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం రాత్రి మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు ఉభయదాతలు సంగిశెట్టి చరణ్,తోట పవన్ కుమార్ అధ్వర్యంలో హరిహరసుత అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా గురుస్వాములు నాగుల స్వామి లక్ష్మణస్వామి అధ్వర్యంలో గణపతి,సుబ్రమనేశ్వరస్వామీ అయ్యప్పస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి అయ్యప్ప స్వామికి ఉభయదాతలు తోటపవన్, సంగిశెట్టి చరణ్ పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేసి మహాపడి వెలిగించి కర్పూరహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి పీఠం ఆవరణ మాలధారణ స్వాముల భజనలు పాటలతో హోరెత్తించారు. అనంతరం ఉభయదాతలు అల్పాహార వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలధారణస్వాములు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో కార్తీక దీపోత్సవం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని వి.ఆర్.నగర్ శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం ఆవరణలో కార్తీకపౌర్ణమి సంధర్భంగా బుధవారం సాయంత్రం శివలింగ ఆకారంలో కార్తీకదీపాలు వెలిగించి కార్తీకదీపోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఆర్.నగర్ మహిళలు అధికసంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి శివలింగానికి పూజలుచేసి దీపాల మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీసంఖ్యలో పరిసరాల నుండి భక్తులు తరలిరావడంతో పెద్దమ్మతల్లి దేవస్థానం ఆవరణ కార్తీకదీపాల వెలుగులతో సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# 14 మంది విద్యార్థులకు అస్వస్థత

**-ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు**
**-విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర దంపతులు**



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బడుగులేరు ఎస్సీ కాలనీలో 14 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, జ్వరంతో అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యానికి 8మందిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి వైద్యపరంగా పరిశీలించగా, మిగిలిన 6 మందిని వారి కుటుంబ సభ్యులు ఇతర ప్రదేశాలకు తరలించారు. ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థులను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆయన సతీమణి ప్రముఖ గ్యాస్ట్రో ఎంటిరోలజిస్ట్ ప్రొఫెసర్ డా.ముక్కు కవిత పరామర్శించారు. ఎమ్మెల్యే సతీమణి కూడా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. త్రాగునీరు నీరు కలుషితమే విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి కారణమని వైద్యాధికారులు ధ్రువీకరించారు. అనంతరం ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, ఎంపిడిఓ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి బడుగులేరు గ్రామాన్ని సందర్శించి, విద్యార్థులు తాగిన బోరు నీటిని పరిశీలించారు. ఆ బోరును తక్షణం సీజ్ చేసి, చుట్టుపక్కల మురుగు నీరు, చెత్త తొలగించే చర్యలు చేపట్టమని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేం దుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 15 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ ఉండేలా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించాలి

**ఎంపి మాగుంటను కలిసిన శ్రీను**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మోదపల్లి మేజర్ కాలువ మరమ్మతులకు నిధులు కేటాయించాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని డిస్ట్రిబ్యూషన్ కమిటీ ఛైర్మన్ కంచుమాటి శ్రీను కోరారు. ఎంపీ మాగుంటను ఒంగోలులోని ఆయన నివాసంలో గురువారం కలిశారు. ముంథా తుఫాన్ కారణంగా మోదపల్లి మేజర్ పరిధిలోని కాలువలు దెబ్బతిన్నాయని వాటికి నిధులు కేటాయించాలని కంచుమాటి శ్రీను ఎంపీ మాగుంటకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొర్రపాటి శ్రీనివాసరావు ఉల్లగల్లు మాజీ సర్పంచ్ కొండవీటి సుబ్బారావు అంబటి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బండ్లమూడి బాధితులకు ప్రభుత్వపరంగా న్యాయం చేస్తాం:జేసి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ చెప్పారు. ఈ ఘటనలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద గురువారం ఆయన ఆర్థిక సహాయం అందించారు. కంట్లం ఏసుదాసుకు రూ.50వేలు, కంట్లం రామయ్యకు రూ.25 వేలు, కంట్లం ఎలీసమ్మకు రూ 25 వేలు, కంట్లం ఏసేపుకు రూ 25 వేలు విలువైన బ్యాంకు చెక్కులను ఇచ్చారు. బాధితులకు అందిస్తున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

## యువనేతను చూసి.. ఉవ్వెత్తున ఉత్సాహం



**మొదటి పేజీ తరువాయి** సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికేందుకు కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్‌సా జీవితం ఆదర్శనీయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో బీర్‌సా ముండా భారత స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు, ఆయన ముఖ్యంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డివిఆర్ మూర్తి కొనియాడారు. గురువారం జయంతి వేడుకలను విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమ్మని నిర్వహించారు. ఆయన ఉద్యమ జీవితం అందరికి ఆదర్శనీయం అన్నారు. ఉపన్యాసం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ రాజమోహన్ ప్రొఫెసర్ సోమశేఖర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజల కోరిక మేరకే పేరు మార్పు

**మొదటి పేజీ తరువాయి** అనడం సిగ్గుచేటు, క్రెడిట్ చోరీలో జగన్‌ని మించిన వారు లేరని దుయ్యబట్టారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్షణ లేకుండా సచివాలయ వ్యవస్థను జగన్ అస్తవ్యస్తంగా తయారు చేశారని తప్పుబట్టారు. ఉద్యోగులకు కనీసం జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా జగన్ వారి జీవితాలతో ఆడుకున్నారన్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించామని, జిల్లా, మండల, గ్రామస్థాయిలో మూడంచెల వ్యవస్థను తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించామని, ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నామని మంత్రి స్వామి తెలియజేశారు.





# కార్తీకమాస పూజల్లో ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రాలైన బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు, శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారిని గురువారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులు ఉభయ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులకు శ్రీ పార్వతీ సమేత స్వామి వారి ఆలయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శర్మలు సాదరంగా ఎదురేగి స్వాగతం పలికారు. వారికి పూలమాలలు వేసి స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక అభిషేకములు చేసి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ఎమ్మెల్యే జనార్దన్ దంపతుల వెంట ఉండి శ్రీమద్ బాలా త్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయంలోని శ్రీ చక్రపీఠం వద్ద ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి పాలంక ప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ దేవస్థానం పాలక మండలి చైర్మన్ సుబ్బారావులు ఆలయ మర్యాదలతో దేవస్థానం శేష వస్త్రాలు బహుకరించారు. ఎమ్మెల్యే జనార్ధన్ వెంట ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు మేకల వల రాజ్ యాదవ్ సాగర్, ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ డి. చలమయ్యడి చలమయ్య, మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల నాసర్ రెడ్డి, మల్లెల అల్లూర రెడ్డి, ప్రసాదు సాంబయ్య, పలు గ్రామాల సర్పంచులు నాయకులు వీరి వెంట ఉన్నారు. ఎరిక్షన్ బాబు తన అనుచర వర్గంతో ఎమ్మెల్యే జనార్దన్ వెంట ఉండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉభయ దేవాలయాలను దర్శించుకున్న దంపతులు

దేవతామూర్తులకు అభిషేకాలు, పూజలు, తీర్థ ప్రసాదాలు స్వీకరణ

ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు సారథ్యంలో సాదర స్వాగతం



## దేశ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి:కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: దేశ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈనెల 13వ తేదీన యూనిట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. దేశ సమైక్యత భావంతో నేటి యువత ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీ కార్యక్రమాలనునిర్వహించాలన్నారు. యువతను చైతన్యపరిచే దేశ సమైక్యతను చాటి చెప్పాలన్నారు.బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించేలాఅన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ రావు, నెహ్రూ యువ కేంద్రం ఉప సంచాలకురాలు కిరణ్మయి, ఐటీసీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## 20 కుటుంబాలు వైసీపి వీడి టిడిపిలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలం రాళ్ళపల్లి పంచాయితీ పూలికుంట్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపి వీడి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. .పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, పార్టీ అధ్యక్షులు కె.ఇంద్రభూపాల్ రెడ్డి, టీడీపి నాయకులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఒంగోలుకు హరిత హారం

**మొదటి పేజీ తరువాయి** నిర్వహించేందుకు నగరపాలకసంస్థ అధికారులు ఏర్పాట్లు చేశారు. పలువురు మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

**విద్యార్థుల పేరుతో ట్యాగింగ్**


నగరంలోని ఇంజినీరింగ్, ఇతర కళాశాలల విద్యార్థులను భాగస్వామ్యులను చేయాలనే ఎమ్మెల్యే జనార్ధన్ కోరిక మేరకు దాదాపు నాలుగువేల మందికి పైగా విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. ప్రతి మొక్కకు ఆ మొక్క శాస్త్రీయ నామం, నాటిన విద్యార్థి పేరు, రోల్ నెంబర్, బ్రాంచి, విద్యాసంస్థ పేరుతో జియో ట్యాగింగ్ చేస్తారు. ఏదైనా ఇబ్బంది ఏర్పడితే వేరొక మొక్కను నాటుతారు. వారి చదువు ముగిసేలోపు మొక్కను పెంచానన్న భావన కలిగించాలనేది ముఖ్య ఉద్దేశ్యం. ఎక్కడెక్కడ మొక్కలు నాటాలనే దానిపై ఈపాటికే కళాశాల యాజమన్యాలకు సమాచారం ఇచ్చారు. నగరానికి నాలుగువైపులా ప్రధాన రహదారులు వెంట నాటనున్నారు.

**విజయవంతం చేయాలి: కమిషనర్**

మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు కోరారు. నగరంలోని వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, నగరపాలక సంస్థ సిబ్బందితో గురువారం స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. 'క్లీన్ ఒంగోలు-గ్రీన్ ఒంగోలు' పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లోపరహిత ఓటర్ల జాబితాను రూపొందించాలి

**మొదటి పేజీ తరువాయి** ఈ సందర్భంగా వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతిరోజు రెండు నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా సాగేలా చూడాలని డిఆర్వో ను కలెక్టర్ ఆదేశించారు. ఏఈఆర్‌ఓలు కూడా బిఎల్వోలు, సూపరింటెండెంట్లతో ఇదే మాదిరిగా సమావేశాన్ని నిర్వహించి ఈ ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ మొత్తం ప్రక్రియకు ఒక ప్రణాళికను రూపొందించాలని డిఆర్‌ఓకు చెప్పారు.సమావేశంలో వివిధ నియో జకవర్గాలకు ఈఆర్వోలుగా ఉన్న ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి,కుమార్, జాన్సన్,సత్యనారాయణ, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు వివిధ క్రీడాంశముల యందుకు (అండర్ -17 కేటగిరీ) ఎస్.దావన్య (100 మీ. పరుగు పందెంలో ప్రథమ స్థానం), సిద్ధార్థ / రాహుల్ (హై జంప్‌లో ప్రథమ స్థానం), దావణ్య, సుశాంత్, యు.స్వాతి (100 మీ. హడిల్స్) 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్' వారి ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఎంపిక కార్యక్రమం ఈ నెల 5వ తేదీన జెడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) మార్కాపురం నందు ఎస్.జి.ఎఫ్ కమిటీ వారి పర్యవేక్షణలో ఎంపిక



చేశారు. జిల్లా స్థాయి వేదిక ఈ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నవంబర్ నెలలో జి.హెచ్.ఎస్ - సింగరాయకొండ నందు జరుగు చున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యా యులు పి.రామా నాయక్ , హెచ్. రామా నాయక్ , జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, షేక్.రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి.పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె.శిరీష రాణి, షేక్.మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె.ఆవు లయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రామా దేవి , కె. ప్రసాద్ (ఆర్ట్), ఎం. అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య , జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## రైలు ఢీకొని ఒకరి మృతి

బాపట్ల మేజర్‌న్యూస్ బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని యువకుడు మృతి. మృతుడు చీరాల విట్టల్ నగర్ కు చెందిన సురేష్ గా గుర్తించిన పోలీసులు. మృతుడు చెవిలో హియర్ ఫోన్స్ పెట్టుకొని ట్రాక్ దాటే సమయంలో వచ్చే గూడ్స్ రైలు సౌండ్ వినపడకపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. కూలి పని కోసం చీరాల నుండి బాపట్ల రెడ్డిపాలెం పనికి వెళ్లే సమయంలో ట్రైన్ లో దిగి పట్టాలు దాటుతుండగా ఈ ఘటన జరిగింది.




## నిరుపేదలకు సరుకులు పంపిణీ

కర్లపాలెం, మేజర్ న్యూస్.నిరుపేదలకు నిత్యావసర సరుకులను డైలీ బ్రెడ్ మిషన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు జిడుగు రాజరత్నం అన్నారు.కర్లపాలెం మండలం లోని యాజలి పంచాయతీ పరిధిలో గల అక్కిరాజు దిబ్బ కాలనిలో నివసిస్తున్న నిరుపేదలకు గురువారం సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజరత్నం నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ముక్కాల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీశైలం నందు కార్తిక పౌర్ణమి సం దర్భంగా వేకువజామున మల్లి కార్జు న స్వామి వారిని బ్రమారంభ అమ్మ వారిని గిద్దలూరు మాజీ శాసనస భ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాం బాబు, దుర్గాకు మారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మండల నిధులపై సర్వసభ్య సమావేశం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం ప్రారంభంలోనే రచ్చరచ్చగా సాగింది. 2023-25 ఆర్థిక సంవత్సరాల్లో మండల పరిషత్ నిధులు దాదాపు ఒక కోటి రూపాయలు పైన మార్చారని, కానీ ఆ నిధులతో ఎక్కడా అభివృద్ధి పనులు జరగలేదని వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు మండిపడ్డారు.పనులు చేయకుండానే నిధులు ఎక్కడ పోయాయో చెప్పాలి! ఏ ఎంపీటీసీ పరిధిలో ఎన్ని పనులు చేశారో, ఎవరికి ఎంత నిధులు కేటాయించారో వివరాలు ఇవ్వాలి! అంటూ రాములు ఎంపీడీవో ను అడిగారు.ఈ విషయంలో కొంతమంది వైసీపీ ఎంపీటీసీలు కూడా రాములు ఆరోపణలకు మద్దతు తెలుపు తూ మండల అధ్యక్షుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లెక్కలు చూపాలని పట్టుబట్టడంతో ఎంపీడీవో సంజీవరావు కలుగచేసుకుని ఈ విషయాలన్నీ చర్చించాలి అంటే సభ్యులు అందరూ సమావేశంకు వచ్చినట్లు కోరం సరిపడ అయినాక ఈ విశాలపై చర్చ జరపాలని ఎంపీడీవో తెలిపారు. ప్రజల డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పకపోతే సమావేశం నుంచి వెళ్ళిపోతాము అని అనడంతో అప్పటికే 15 మంది ఎంపీటీసీలో 7 మంది సమావేశం జరపడానికి సంతకాలు పెట్టారు. వైసీపీ ఎంపీటీసీలు కొంతమంది సమావేశం బాయ్ కాట్ చేశారు. మరి కొంతమంది హాజరు కాలేదు. అయితే సమావేశం జరగాలి అంటే కోరం 8 మంది సభ్యులు ఉండాల్సి ఉండగా చివర్లో సమావేశం జరపటానికి చాపలమడుగు ఎంపీటీసీ ఏగిరెడ్డి అంగీకరించడంతో కోరం సరిపోయినందున తిరిగి సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు వారి ప్రతిపాదికలు చదువుకుంటుపోయారు.

## కూటమి ప్రభుత్వంలో చేనేతలకు మేలు



రేపల్లె, మేజర్‌న్యూస్: చేనేతలకు కూటమి ప్రభుత్వం నిత్యం అందుతుం దని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. గురు వారం పట్టణంలోని 17వ వార్డు ఇసు కపల్లి చేనేత సొసైటీ దగ్గర మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులకు బియ్యం మ నిత్యావసర సరుకులు పంపిణి చేశారు.ఈ సం దర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ చేనేత కార్మి కుల సంక్షేమంకోసం అనేక పథకాలు అంది స్తున్నాయని తెలిపారు. 50 కిలోల బియ్యం కేజీ కందిపప్పు కేజీ ఆయిల్ కేజీ బంగా ళాదుంపలు నేత కార్మికులకు అందజేశారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు ఈ విధంగా ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి చెరుకుపల్లి మండల అధ్యక్షులు తాతా ఏడుకొ ండలు, కౌతవరపు నాంచార రావు, కౌన్సిలర్ గంగమ్మ, సొసైటీ మేనేజర్ శోభన్ బాబు, సిహెచ్ ప్రశాంత్ పాలకేంద్రం కార్యదర్శి వీరశంకర్, టిడిపి నాయకులు వై..యానాది రావు ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ సాంఘిక నాటక రచయిత ఆశీర్వాదం సంతాప సభ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఎం డ్లూరు అరుంధతి నగర్‌లో ఇటీవల మరణించిన సాంఘిక నాటకాల దర్శకుడు రణరంగం సాంఘిక నాటకం రచయిత స్వర్గీయ బిరుదుల ఆశీర్వాదం సంతాప సభ కెవిపిఎస్ నాయకులు అట్లూరి రాఘవులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బహుజన రచయతల వేదిక మాజీ జిల్లా కార్యదర్శి అట్లూరి రామారావు పాల్గొని మాట్లాడుతూ విద్యావంతుడైన బిరుదుల ఆశీర్వాదం వయసులో గ్రామ సేవలలో జరిగే అల్పవర్ణాల అగ్రవర్ణాల మధ్య గల ఘర్షణలను సమన్వయపరుస్తూ చేసిన రచన అనేక పర్యాయములు వివిధ గ్రామాలలో తను సొం తగా మార్గదర్శకం చేస్తూ జనరంజకంగా ప్రద ర్శిచండం జరిగిందన్నారు. కార్యక్రమంలో విడుదల వెం కట్రావు, అటూరి సుధాకర్ రావు, పల్లెపాడు సుబ్బారావు, వంకాయలపాడు సుబ్బారావు పాల్గొని ఆశీర్వా దం చిత్రపటానికి నివాళులర్పించారు.



## రసాయన రహిత ఆహార ఉత్పత్తులే పొలంబడి లక్ష్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: రసాయన రహిత ఆహార ఉత్పత్తులే పొలంబడి లక్ష్యమని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తో కలిసి గోవాడ గ్రామం లో నిర్వహించిన పొలంబడి కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కొంత పొలం సేంద్రీయ పద్ధతులతో వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ బీజామృతం ద్వారా విత్తన శుద్ధి చేయడం వలన కలుగు ప్రయోజనాల గురించి తెలియజేశారు. బీజామృతం తో విత్తన శుద్ధి చేయు విధానం చేసి చూపించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీ లక్ష్మీ, ఆదర్శ రైతు నరిశెట్టి రమేష్ బాబు , పుట్టా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## స్వదేశీ వస్తువులు వాడాలని అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ చేపట్టినటువంటి ప్రవాస్ యోజనలో భాగంగా దోర్నాల మండలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డిలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ నిర్భరభారత్‌లో భాగంగా ప్రతి ఒక్క భారతీయుడు స్వదేశీ వస్తువులు వాడారని తద్వారాన్ని దేశం స్వయం సమృద్ధి సాధించగలరని ప్రచారం చేస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలు స్టిక్కర్లతో ప్రజలకు అవగాహన కల్పించారు. గిరిజన తాండాలకు పర్యటించి ప్రధానమంత్రి జన్మాన్ యోజనలో భాగంగా జరుగుతున్న పనుల పైన గిరిజనుల సమస్యల పైన వారి జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గిరిజన నాయకులు దాసరి అంకన్న, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండల బాల కాశి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రదేశాల్లో ఇసుక తవ్వడం నిషేధం



అద్దంకి, మేజర్‌న్యూస్: అనుమతి లేని ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు నిలిపి వేసినట్లు తహసీల్దార్ జీ శ్రీచరణ్ తెలిపారు. మండల టాస్కోర్స్ కమిటీ సమావేశం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద జరిగింది. ఈసందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపడం, అమ్ముకోవటాన్ని పూర్తిగా నిషేదించినట్లు తెలిపారు. ఊటబావులు, వంతెనలు, పైపులైన్ లకు 500 మీటర్ల లోపు ఇసుక తవ్వకాలు చేపట్టరాదన్నారు. యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపినట్ల తెలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


## నేడు వేమూరు టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్


వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు ప్రజా ఫిర్యాదుల దినోత్సవం జరుగుతుందన్నారు మండల గ్రామాల ప్రజలు ఈ ప్రజావాణిలో తమ అర్జీలను ఎమ్మెల్యే ఆనందబాబుకు అందజేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రకటనలో తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల



గురువారం ఉదయం శ్రీశైలం శ్రీమల్లికార్జున భ్రమరాంభ దేవస్థానం నందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్





ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీసీ మాజీ సిఈవో రామ్ ప్రసాద్. నూతనంగా భాధ్యతలు స్వీకరించిన రాహుల్, త్రోవగుంట రిలీఫ్ మేనేజర్ రాజ్ దొరయ్





## కందుల నివాసంలో దామచర్ల కుటుంబం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సమేతంగా మార్కాపురం పట్టణంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారిరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మార్కాపురం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## దామచర్ల జనార్ధన్ ప్రత్యేక పూజలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలోని త్రిపురాంతకేశ్వర స్వామి వారిని, బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, దోర్నాల టిడిపి మాజీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, టిడిపి నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజలకు వేగవంతంగా ప్రభుత్వ సేవలు అందాలి - డేటా ఆధారిత పాలనపై సదస్సులో సీఎం చంద్రబాబు

### వర్చువల్‌గా వీక్షించిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దీర్ఘకాలిక, మధ్య కాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు. ఈ డేటా ఆధారిత సదస్సుకు ఒంగోలు కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూత దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిం



చుకుని పౌరులకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించడం జరిగింద న్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాల న్నారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించు కోవడం జరుగుతుందన్నారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ విని యోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలి గామన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని, ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్ధంగా వినియోగించా లన్నారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలన్నారు. పోలీసు వితభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని సూచించారు.





# మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ కృషి

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. గురువారం అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలం కొప్పెరపాడు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు 430 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు నెడ్ క్యాప్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించామని అన్నారు. వీటితో పాటు మరో 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను అందజేశారు.

**రూ.4.75 కోట్లతో బీటీ రోడ్డు**





బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ. 4.75 కోట్ల వ్యయంతో కొప్పెరపాడు - జమ్మలమడక గ్రామాల మధ్య నిర్మించనున్న ఈ బీటీ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కోరిన వెంటనే మంజూరు చేశారని గుర్తుచేశారు. అనంతరం కొత్తూరులో వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్‌లో ఎరువుల నిల్వలను మంత్రి గొట్టిపాటి స్వయంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారికి అవసరమైన ఎరువులు సమయానికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానికి ఎరువులు, విత్తనాలు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్డీఎస్ పరిశ్రమతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. కూటమి ప్రభుత్వం దొనకొండను పారిశ్రామిక కారిడారుగా ఏర్పాటు చేసేందుకు ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్‌డిఎస్, యుద్ధ ఆయుధాలకు అవసరమయ్యే సామాగ్రిని తయారు చేసే పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు కృతనిచ్చేయంతో ముందుకొచ్చిందని తెలిపారు. ఈ పరిశ్రమ ఇక్కడ ఏర్పాటయితే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దొనకొండను పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న కృషికి ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో డాక్టర్



గొట్టిపాటి లక్ష్మీ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తుపాను నష్ట నివారణ చర్యలు రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు తదితర అంశాలపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలోని ఎనుకబడిన దొనకొండ ప్రాంతంలో ఆర్డీఎస్ పరిశ్రమను స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. వెనుకబడిన దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఇది మంచి అవకాశంగా చెప్పారు. దొనకొండలో వలసలు నివారించేందుకు ఇది ఎంతో మేలు చేస్తుందని ఆనందం వెలిబుచ్చారు. అదేవిధంగా దర్శి పట్టణంలో డిగ్రీ కాలేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల తుఫాన్ బీభత్సానికి దర్శి ప్రాంతంలో జరిగిన పంట నష్టం, అదే విధంగా ప్రభుత్వ ఆస్తుల నష్టాలపై సీఎం చంద్రబాబుకు నివేదిక అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా మీరు ప్రజల్లో ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారని డాక్టర్ లక్ష్మి తెలియజేశారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని కొమరోలు వన్, టూ, త్రీ, ఎడమకల్లు, చింతలపల్లి సచివాలయాలను గురువారం స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సర్వేలు, సంక్షేమం, నివేదికలు పేరుతో రకరకాల పనులు అప్పగిస్తున్నందున ప్రభుత్వ సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా, బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉంది కావున, ఎవరి బాధ్యతను వాళ్లు విధిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కౌశలం, సిటిజన్ ఈకేవైసీ,తల్లికి వందనం, చిన్నారుల బయోమెట్రిక్ నూతన నికరించడం, వాహనదాత ఆధార్ సీడింగ్, ఇలా అన్నీ సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రోగ్రెస్‌ను సిబ్బంది అందరితో కలిసి సమీక్షించి వేగవంతం చేయటానికి కావలసిన సూచనలు సలహాలు ఇస్తూ అన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయాల్లో హాజరు పట్టి, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రాముఖ్యంగా డి డి వో లుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బందికి, పై అధికారుల నుండి వచ్చే సమాచారాన్ని కచ్చితంగా తెలియజేస్తూ, సమన్వయంతో బాధ్యతగా పని చేయించాల్సిన అవసరం ఎంతైతే ఉందో, అదే విధంగా పనిచేయని సిబ్బందిపై పై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతకూడా అంతేఉందనితెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ వన్ డి.బ్రహ్మయ్య, జనార్దన్ రెడ్డి, జానకిరామ్, మనోహర్ రెడ్డి, జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎగువచెర్లోపల్లిలో వైసిపి సంతకాల సేకరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాల మండలంలోని ఎగువ చెర్లోపల్లి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెను వెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా పెద్ద దోర్నాల వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎగువ చెర్లోపల్లి గ్రామంలో గడప గడపకి వెళ్లి సంతకాలు సేకరణలో అల్లు రాంభూపాల్ రెడ్డి, కొత్తకోట బాల రాజు, యల్లారావు, గోదా రవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టీఐ వింగ్ నూతన కార్యదర్శిగా ఇనుగనూరి వెంకటేశ్వరరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా ఆర్టీఐ వింగ్ కార్యదర్శి ఇనుగనూరి వెంకటేశ్వర రెడ్డి, పార్టీ అభివృద్ధి దిశగా తనకు ఇచ్చిన ఈ బాధ్యతకు కృతజ్ఞతలు తెలియజేశారు.అన్నా రాంబాబుని శాలువా, పూలదండల తో సత్కరించిన వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూపార్టీ బలో పేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. రాబోయే ఎన్నికల్లో అన్న రాంబాబుని ఘన విజయం సాధింపజేసి, మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చూడడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలుశిక్ష



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన వాహన చోదకులకు స్థానిక ఎస్సై జె.నాగ రాజు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా, గురువారం గిద్దలూరు కోర్టు న్యాయమూర్తి భరత్ చంద్ర జరిమానా, జైలు శిక్ష విధించినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు. మండలంలో మద్యం తాగి ఆటో నడిపిన చోదకుడికి 27 రోజుల జైలు శిక్ష రూ.10 వేలు జరిమానా, మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన మరో నలుగురికి ఒక్కొక్కరికి 19 రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారు. అలానే మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన మరో వ్యక్తికి 25 రోజులు జైలు శిక్ష రూ.10వేలు జరిమానా, మద్యం తాగితిచక్ర వాహనం నడిపిన ఇంకొక వ్యక్తికి 30 రోజులు జైలు శిక్ష రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి భరత్ చంద్ర తీర్పు ఇచ్చి నట్లు ఆయన తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని, అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనుకోని సంఘటన ఏదైనా జరిగితే కుటుంబ సభ్యులు భారీగా నష్టపోయే అవకాశం ఉన్నందున, మద్యం సేవించి వాహ నాలు నడప కుండా ప్రాణాలను కాపాడుకో వాలని, అలాకా కుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు ప్రజలను హెచ్చరించారు.



## రైతులు స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మొంథా తుఫానుతో వరి పంట మునిగి నష్టపోయిన రైతులు తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే వరి రకాలను ఎంచుకోవాలని ఇది తక్కువ సమయంలో మంచి ఆదాయాన్ని పొందడానికి సహాయపడుతుందని బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం వరి పంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.కృష్ణవేణి సూచించారని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.ఇ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గురువారం మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాను తాకిడికి గురైన మండలలైన చీరాల, వేటపాలెం, చిన్నగంజాం, కారంచేడు మరియు పర్చూరు మండలాల్లో 15 నుండి 45 రోజుల వరి పంట నీటిలో మునిగిపోవడం రైతులకు అపార నష్టం కలిగించన్నారు. ఈ మండలాల్లోని రైతులు రబీ పంట వేసుకోవడానికి స్వల్ప కాలిక రకాలైన ఎన్ ఎల్ ఆర్ 3354, ఎన్ ఎల్ ఆర్ 3238, ఎన్ ఎల్ ఆర్ 40054, ఎన్ ఎల్ ఆర్ 4001,ఎన్ ఎల్ ఆర్ 34449, బి పి టి 2411, ఎమ్ టి యు1010, ఎమ్ టి యు 1282, ఎమ్ టి యు 1156 వంటి రకాలు దాల్వా వరి సాగుకు అనుకూలమైనవన్నారు.ఈ రకాలన్నీ 120 నుండి 130 రోజుల పంట కాలాన్ని కలిగి ఉంటాయని బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం వరి పంట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.కృష్ణవేణి తెలియజేసారని రైతులకు శాస్త్రవేత్త సూచనలు పాటించి సాగు చేయ్యాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డి కొత్త గొల్లపాలెం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈదుమూడి గ్రామానికి చెందిన మాదుగుల విజయకుమార్ అనే వ్యక్తి తన మోటార్‌సైకిల్‌పై పచ్చళ్లు అమ్ముకుంటూ ఆవులదొడ్డి కొత్త గొల్లపాలెం గ్రామానికి చేరుకున్నప్పుడు, ఎదురుగా వచ్చిన AP 39 J 2915 నంబర్ మోటార్‌సైకిల్ నడుపుతున్న వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో విజయకుమార్ రక్తగాయాలు పొందగా, అతన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుండి వచ్చిన ఇంటిమేషన్ మేరకు చిన్నగంజాం ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పోలీసులు ప్రమాదానికి కారణమైన వాహనదారుని గుర్తించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని సమాచారం.

## మార్కాపురంలో 'ఇంటింటికీ స్వదేశీ' నినాదం



మార్కాపురం, మేజర్‌న్యూస్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా మార్కాపురం టౌన్‌లో బీజేపీ నేతలు ప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించారు.. టౌన్ కమిటీ శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల పటిష్టతతో పాటు "స్వదేశీ వస్తువుల వినియోగం" పై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శక్తీ ప్రముఖ్‌గా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ప్రతి ఇంట స్వదేశీ – ఇంటింటా స్వదేశీ" అనే నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. వికసిత భారత్–2047 లక్ష్యాన్ని సాధించేందుకు ఆత్మనిర్భర భారత్ మార్గంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం అత్యవసరమని అన్నారు. పర్యావరణహితమైన స్థానిక ఉత్పత్తులను వినియోగించడం ద్వారా పర్యావరణ సంరక్షణతో కూడిన ఆత్మనిర్భర భారత్ సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ కరపత్రాల పంపిణీ చేస్తామని ఏలూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, పార్టీ నాయకులు శాసనాల సరోజిని దేవి, పీవీ కృష్ణారావు, చెన్నయ్య, ఆంజనేయులు, సతీష్, ప్రవీణ్, లక్ష్మీదేవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సిఐకి టిడిపి నేతల ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును టిడిపి నాయకులు గురువారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో నేతలు సిఐ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పామూరు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సిఐ విజయవంతం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, యిర్ర కోటిరెడ్డి, మన్నం రమణయ్య, షేక్ హాజీ గౌస్, పులి నాయబా, దేవరపు మాల్యాద్రి, దయుండే తిరుపతయ్య, మోరుబోయిన గిద్దయ్య యాదవ్,గోళ్ళ వీరబాబు, చావా సుబ్బారావు, రెక్కల వెంకట రమణారెడ్డి, పత్తు మస్తాన్, మోబినా మౌలాలి పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో మోక్షిత్ అభిరామ్ పుట్టినరోజు వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ సీనియర్ నాయకులు తేలప్రోలు నాగేశ్వరావు మనవడు తేలప్రోలు మోక్షిత్ అభిరామ్ జన్మదినం సందర్భంగాగురువారం వేట పాలెం మండలం కొత్తపేటలోని బాలమ్మ వృద్ధాశ్రమ లో బాలుడి తండ్రి జయశంకర్ బస్తా బియ్యం, కూర గాయలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మోక్షిత్ అభిరామ్ కు దీవెనలు అందించి మంచిగా చదువు కొని ఎంతో ఎత్తుకు ఎదగాలని దీవెనలు అందించారు.కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్దన్,టీడీపీ నాయకులు గాత్రం బాబురావు పాల్గొన్నారు.

## రైతులు పంటలను పునరుదించాలి ఏవో నిర్మలాదేవి



చీరాలరూరల్, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులు నిరుత్సాహానికి గురికాకుండా పంటలను విత్తనాలు చెల్లి మరల పునరుద్దించాలని అగ్రికల్చర్ ఏవో నిర్మల దేవి అన్నారు.గురువారం బోయినవారిపాలెం మరియు ఈపురుపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. నిర్మలాదేవి హాజరై మాట్లాడా రు.తుఫాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, పలు ప్రాంతాల్లో వరి పంటలు పూర్తిగా నీటమునిగిపోవడం వలన పంటలు పాడైపోయా యని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు నిరుత్సాహానికి గురి కాకుండా మళ్లీ విత్తనాలు వేసి పంటను పునరుద్ధరించుకోవాలని సూచించారు. తక్కువ కాలపరిమితి గల వరి రకాలను ఎంచుకొని పంటలు వేయాలని సూచించారు.అలాగే, రైతులు విత్తనాలను ఎంచుకునేటప్పుడు ధృవీకృత విత్తనాలనే ఉపయోగించాలని, పంట పునరుద్ధరణ సమయంలో ఎరువుల వాడకం, నీటి నిల్వల నియంత్రణ వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మోహనకృష్ణ మాట్లాడుతూ రైతులకు సహకరించేందుకు సమాఖ్య ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బోయిన కేశవులు, వి.ఏ.ఏ. జ్యోతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై 11 మందికి గాయాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు దక్షిణ బైపాస్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద కారు ఆటోను ఢీకొనడంతో 11 మంది మహిళలు గాయపడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం ఎస్సీ కాలనీ చెందిన మహిళలు గుడ్లూరు మండలం మోచర్ల వద్ద మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు మహిళలు ఆటోలో వెళ్లారు. తిరుగు ప్రయా ణంలో ఉలవపాడు బైపాస్ వద్ద పెట్రోల్ బంకులో డీజిల్ పోసుకొని రోడ్డు మీదకు వస్తున్న ఆటోను అటువైపు వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# గర్భగుడిలోని అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల పోలేరమ్మ తల్లి దేవస్థానంలో గురువారం మహా అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది.చీరాల పట్టణం లోని పాపరాజుతోటలో స్వయంభుగా వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో ఒక మహా అద్భుతమైన సంఘటన చోటుచేసుకుంది. సుమారు 300 సంవత్సరాలుగా పైబడిన ఈ ఆలయం లో స్వయంభూగా శ్రీ పోలేరమ్మ ,పోతురాజు స్వామి వెలిసి ఉన్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి కాగా తర్వాత రోజు గురువారం ఉదయం సూర్యభగవానుడు ఉదయించేటప్పుడు సూర్య కిరణాలు లిఅమ్మవారి అర్ధముఖంలి పై నేరుగా పడటం భక్తుల కళ్లకు వినూత్నమైన దృశ్యంగా నిలిచింది.సాధారణంగా అమ్మవారి ఆలయం మొత్తం ఒక మూసిన రేకుల షెడ్‌తో కప్పబడి ఉంటుంది. గర్భాలయ ధ్వారం మినహా ఆలయమంతా మూసినట్లు ఉండటం వల్ల సూర్యకిరణాలు లోపలికి రాకపోవడం సహజం.



ఆలయం చుట్టు పెద్ద అంతస్తులు గల భవనాలు ఉండటం మనం గమనించవచ్చు. అయినప్పటికీ ఈసారి సూర్యుడు ఉదయించే సమయాన సూర్యకిరణాలు నేరుగా లిఅమ్మవారి ముఖాన్ని తాకడంలి అమ్మవారి మహిమగా భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు భావిస్తున్నారు. అదేవిధంగా ఆలయానికి ఎదురుగా వందల ఏళ్లుగా ఉన్న తృశూలాకారపు రవి చెట్టు మరింత విశిష్టతనిస్తుంది . పోతురాజు స్వామి ఆలయ ప్రాంగణంలో పోలేరమ్మ తల్లి పక్కనే ఉండటం, సాధారణముగా పోతురాజు స్వామి పోలేరమ్మ తల్లికి ఎదురుగా ఉండటం అన్ని అమ్మవారి ఆలయంలలో చూస్తాము, ఇలా పోతురాజు స్వామి అమ్మవారి పక్కనే ఉండటం మరియు ఎన్నో దశాబ్ధాల చరిత్ర కలిగినటువంటి అంకమ్మ తల్లి పావనం కూడ ఈ అమ్మవార్ల పక్కనే ఉం డటం ఈ స్థల పవిత్రతను మరింత ప్రతిబింబి స్తోంది. భక్తులు ఈ అద్భుత దృశ్యాన్ని చూసి, ఇది అమ్మవారి దివ్య చైతన్యానికి సంకేతం అని నమ్ముతూ, ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.



## సీఐకు పట్టు వస్త్రం అందజేసిన దారపనేని, బైరెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా తాజాగా బాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కలిసి సిఐకి దుశ్యాలవతో ఘన సన్మానం చేసి కనకదుర్గ అమ్మవారి పట్టు వస్త్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రధాన సమస్యలపై సీఐతో సుదీర్ఘంగా చర్చించారు. పామూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని హైవేపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని వారు సూచించారు.సిఐ మాకినేని శ్రీనివాసరావు స్థానిక సమస్యలపై సమగ్ర అధ్యయనం జరిపి త్వరలోనే ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోపాడు టీడీపీ నాయకుడు యరశింగు రాయుడు పాల్గొన్నారు.



## పట్టణంలో పలు అభివృద్ధి పనులుకు శంకుస్థాపన

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు త్వరిదిగ దిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సిసి రోడ్ల శంకుస్థాపనకు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దలూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు చీరాల మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి అన్నారు.ఆయా వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించటం జరిగింది అన్నారు.31వ వార్డులో సీసీ రోడ్డు మరియు డ్రెయిన్ పనులను,12వ వార్డులో వేమా ఫ్యాషన్ ఎదురుగా జరుగుతున్న డ్రెయిన్ పనులను,అదే విధంగా 26వ మరియు 32వ వార్డుల్లో సీసీ రోడ్డులకు భూమి పూజ కార్యక్రమాలను చేయటం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి పెద్ద పిఠ వేసింది అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో అవసరమైన రోడ్లు, డ్రెయిన్‌లు, మౌలిక సదుపాయాలను క్రమంగా పూర్తి చేస్తామని తెలిపారు.ప్రజల సౌకర్యమే తమకు ప్రథమ ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు.ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ డిఈ రఘురామ్,ఏఈ రవికుమార్,టిపిఓ శ్రీనివాసరావు, 26వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ శోభనరెడ్డి, 32వ వార్డ్ కౌన్సిలర్ గొట్టిపాటి ఎబినెజర్,కాంట్రాక్టర్‌లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం ఏమినిటీస్ సెక్రటరీలు,వార్డ్ కౌన్సిలర్లుస్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలపై ఈగల్ టీం అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈగల్ టీం ఐ జీ పి ఆ.కే. రవికృష్ణ బాపట్ల జిల్లా ఎస్పీ.బి. ఉమా మహేశ్వర్ సూచనల మేరకు గురువారం బాపట్ల పట్టణంలోని బాపట్ల జూనియర్ కాలేజీలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈగల్ విభాగం యొక్క విధి విధానాలు మరియుగంజాయి కి సంబంధించి వాటి వలన కలిగే అనర్ధాలు, గంజాయి కేసుల శిక్షల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా విద్యార్థులు యువత ఏ విధంగా గంజాయి, మత్తు పదార్థాల బారినపడి జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారో అనే అంశాలపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సుమారు 230 మంది విద్యార్థులతోపాటు, ఉపాధ్యాయులు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సహజ సిద్ధ సూర్యపుత్ర

- రైతు భవిష్యత్తు మార్చే నూతన అద్భుతం
- దేశీ గోమూత్రం ఆధారంగా రూపొందించిన సహజ వ్యవసాయ ద్రావణం
- రసాయన రహిత పద్ధతిలో పంటలకు కొత్త జీవం పోస్తున్న సూర్యపుత్ర

పామూరు, మేజర్‌న్యూస్: రసాయనాల ఆధిపత్యంలో చిక్కుకున్న వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి తీసుకొస్తూ డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన సూర్యపుత్ర సహజ ద్రావణం రైతుల్లో విశేష స్పందన తెచ్చుకుంది. పూర్తిగా సహజ పద్ధతిలో దేశీ గోమూత్రంతో పాటు కలబంద, కుంకుడుకాయ, శీకాకాయ, ఉసిరి, వేప, జామాయిల్ వంటి ఏడు రకాల ఔషధ మొక్కల సారాలతో ఈ ద్రావణం తయారు చేయబడిందని ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు.సూర్యపుత్రలోని సహజ పదార్థాలు మొక్కలకు అవసరమైన పోషకాలు, ఖనిజాలు, జీవక్రియ పదార్థాలు సమృద్ధిగా అందిస్తాయని ఆయన వివరించారు. ఇది మొక్కలను శిలీంద్ర, పురుగు వ్యాధుల నుంచి




రక్షించడమే కాకుండా పిచికారీ చేసినప్పుడు ఆ ద్రావణం ఆకులపై సమానంగా పాకేలా చేస్తుందని చెప్పారు. సూర్యపుత్రను జీవామృతం, వానపాముల ద్రవం, గుడ్డు ద్రావణం, చేపల సారం వంటి సహజ ఎరువులతో కలిపి వాడితే పంటలు మరింత ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. దేశీ ఆవుల గోమూత్రం సేకరణ ద్వారా రైతులకు తయారీ ప్రక్రియ ద్వారా మహిళలకు నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశీ గోవుల సంరక్షణతో పాటు ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే సూర్యపుత్ర లక్ష్యమని డాక్టర్ రామిశెట్టి శివశంకర్ స్పష్టం చేశారు.



## మండవ జయంత్‌బాబు జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈరోజు AVVAS ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల సమాఖ్య ఛైర్మెన్ మండవ జయంత్ బాబు గారి జన్మదిన వేడుకలు ,ఘనంగా జరిగింది .ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బొమ్మాజీ అనిల్ గారు ,మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ మండవ రంగారావు గారు, హాజరయ్యారు. అన్ని గ్రామాల నాయకులు ,కార్యకర్తలు , అభిమానులు, హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు. బొమ్మాజీ అనిల్ గారు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండవ రంగారావు గారు,నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ ,దేవభక్తిని ప్రసాద రావు,కడియాల రఘుబాబు, నాయుడు భానుచందర్, ముత్తనపల్లి రామలింగయ్య, మండవ గోపీచంద్, ముల్లూరి మురళి, రెబ్బవరపు ప్రభాకర్, పోకూరి శ్రీనివాసరావు, చుండూరి రఘురాం, కాకర్ల విజయ్, రావి ఉమామహే శ్వరరావు, శుద్ధపల్లి అనిల్, శుద్ధపల్లి నరసింహారావు, దుద్దుకూరు దుద్దుకూరి డేవిడ్ డేవిడ్, ఎద్దు రాంబాబు , మారెళ్ళ సురేంద్ర, మండవ శివానంద రావు,పారా నరసింహారావు, నర్రా సురేష్, దొప్పా శేషయ్య,నైనాలా భావన్నారాయణ, గంగవరపు జోసఫ్, మల్లిపెద్ది బాలకృష్ణ, కాకర్ల వాసు, మరెళ్ల హరి కుమార్, మండవ కోటేశ్వర రావు,బోడపాటి రామకృష్ణ, కొమ్మాలపాటి సుబ్బారావు, అన్న బత్తిన శివకృష్ణ, నరిపెద్ది అనిల్, రావి నరసింహారావు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## సచిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆవుల సంజీవరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్ : ఏపీ ఆర్ గ్రూప్స్ డైరెక్టర్ ఆవుల సంజీవరెడ్డి గురువారం ముం బాయి లో భారత జట్టు మాజీ కెప్టెన్ సచిన్ టెం డూల్కర్ ను ఆయన నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచిన్ టెండుల్కర్ కు ఆవుల సంజీవరెడ్డి పూల బొకే అందించి ఆప్యాయంగా కొద్దిసేపు మాట్లాడారు.



## బీసీ విభాగం కార్యదర్శిగా నాగమోహన్

రేపల్లె, మేజర్‌న్యూస్:వైయస్సార్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి గా నాగ మోహన్ కృష్ణ ను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా నాగ మోహన్ కృష్ణ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఇంతటి ఉన్నతమైన పదవిని అందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి కి జిల్లా పార్టీ అధ్యక్షుడు మెరుగు నాగార్జున, నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ ఈవూరు గణేష్ కి రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం బి సి లపై కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని విమర్శించారు. అందులో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్ట్ చేసి ఆనందం పొందుతున్నారని ఆరోపించారు.సమాజంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన ఈ కాలంలో కల్తీ మద్యానికి సంబంధించి ఏ ప్రమేయమూ లేని మాజీ మంత్రి జోగి రమేష్ ని అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ నాయకుడైన జోగి రమేష్ ని ఆయన కుటుంబాన్ని దురుద్దేశపూర్వకంగా ఇరికించడం ప్రజాస్వామ్య సూత్రాలకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అన్నారు. స్వయంగా సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పరిస్థితిలో, విచారణ ప్రారంభంకాకముందే ఆయనను అరెస్ట్ చేయడం న్యాయపరమైన ప్రక్రియకు విరుద్ధం అన్నారు.కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన తొక్కిసలాటలో నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం, అలాగే మొంథా తుపాన్ సహాయక కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం ఈ రెండు అంశాలనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ అరెస్ట్‌ను రాజకీయ డైవర్షన్‌గా ఉపయోగిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ విలువలు బీసీలపై అన్యాయ అక్రమ



కేసులు మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలపై ఆధారపడి ఉంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం బీసీ, ఎస్సీ వర్గాల నాయకులను అణచివేయడం తప్పుడు ఆరోపణలతో ఇరికించడం ద్వారా ఈ విలువలను ధ్వంసం చేస్తోందన్నారు.రాజకీయ ప్రతీకారంతో బీసీ నాయకుడైన జోగి రమేష్‌ను అరెస్ట్ చేయడం, రాష్ట్రంలోని సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడమే కాకుండా పేదల వెనుకబడిన వర్గాల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు.

# జోహ్రాన్ మమ్దాని గెలుపు ప్రత్యామ్నాయ విధానానికి మలుపు

## మమ్దాని అభినందన కార్యక్రమంలో సిపిఎం నాయకులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్ గా సోషలిస్టు భావాలున్న జోహ్రాన్ మమ్దాని గెలుపు అమెరికా గడ్డపై ప్రత్యామ్నాయ గళాన్ని ప్రతిబింబిస్తుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ మమ్దాని గెలుపు ప్రపంచంలో అభ్యుదయ, ప్రగతిశీల శక్తులకు నైతిక బలం ఇస్తుందని తెలిపారు. ప్రపంచఆర్థిక వ్యవస్థకు గుండెకాయ వంటి న్యూయార్క్ గడ్డపై ఆయన గెలుపు సామ్రాజ్యవాదులకు గొడ్డలిపెట్టువంటిదన్నారు. కేరళలో సాధించిన అత్యంత పేదరిక నిర్మూలన దేశానికి ఆదర్శంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పమిడి వెంకటరావు, కంకణాల ఆంజనేయులు, కాలం సుబ్బారావు, బి రఘురామ్, వి. బాలకోటయ్య, కె రమాదేవి, ఉబ్బా ఆదిలక్ష్మి, నాయకులు జి. శ్రీనివాసులు, నెరుసుల వెంకటేశ్వర్లు, టి. మహేష్, సి హెచ్ వినోద్, కెఎఫ్ బాబు,జి ఆదిలక్ష్మి జి. శేషయ్య, సిహెచ్ రాంబాబు, బివి రావు, జాలా అంజయ్య పాల్గొన్నారు.

# సరదాగా డయల్ 100కు ఫోన్ కోర్టు ఫైన్!

### అవసరం లేని ఫోన్లు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు:ఎస్ఐ హెచ్చరిక





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మద్యం మత్తులో ఎమర్జెన్సీ నంబర్లకు సరదాగా ఫోన్లు చేసిన వ్యక్తిపై పోలీసులు న్యూసెన్స్ కేసు నమోదు చేశారు. పుల్లలచెరువు మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన కోటా యోహాను అలియాస్ సుధీర్ (34) 2వతేదీన రాత్రి సమయంలో మద్యం మత్తులో డయల్ 100/112 నంబర్లకు, అలాగే ఉన్నతాధికారులకు పదేపదే కాల్స్ చేసి వారి సమయాన్ని వృథా చేశాడు. ఇంతటితో ఆగక గ్రామ రోడ్డుపైకి వచ్చి బూతులు తిట్టడంతో పుల్లలచెరువు ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచారు. మార్కాపురం కోర్టు విచారణ అనంతరం యోహానుకు రూ.2వేలు జరిమానా, చెల్లించలేని పక్షంలో రెండు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ మండల ప్రజలకు హెచ్చరికగా తెలిపారు. డయల్ 100/112 వంటి ఎమర్జెన్సీ సేవలు అత్యవసర పరిస్థితుల కోసం మాత్రమే సరదాగా ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## వాగులో పడి మానసిక వికలాంగురాలి మృతి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు వాగులో పడి మానసిక వికలాంగురాలు మృతి చెందిన సంఘటన చీర్లదిన్నె గ్రామంలో జరిగింది. కనిగిరి మండలం చీరలదిన్నె గ్రామానికి చెందిన కొప్పర్తి రోశయ్య రెండవ కుమార్తె కొప్పర్తి ధనలక్ష్మి (32) బుధవారం తమ గేదెలను మేపుకొనుటకు పొలానికి వెళ్ళింది. అక్కడ ఉన్న నేరెళ్ల వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందింది. మృతదేహం గురువారం ఉదయం 7 గంటలకు వాగులో తేలాడు చున్నదని మృతురాలి తల్లి లక్ష్మీదేవి ఇచ్చిన రిపోర్టు మేరకు కనిగిరి ఎస్సై టి.శ్రీరాం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీఐ వింగ్ జిల్లా కార్యదర్శిగా ఇనుగనూరి



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఆర్టిఐ కార్యదర్శిగా ఇనగనూరి వెంకటేశ్వర రెడ్డి నియమితుల య్యారు. ఈ సందర్భంగా గురువారం గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అన్నా రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం అన్నా రాంబాబుకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, బొకేలు అందించి ఘనంగా సత్కరిం చారు. అనంతరం ఈనుగనూరి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా నన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్నా రాంబాబును ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంతోపాటు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు గట్టి కృషి చేస్తానన్నారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్ షాప్



బాపట్ల మేజర్‌న్యూస్: కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో రేయిమాజిన్గు, పవర్ ai& జన్ al ఫర్ రియల్ వరల్డ్ అనాలిటిక్స్ అనే అంశంపై మూడు రోజులు బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థుల కోసం ప్రారంభిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.ప్రారంభ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందజేయడంలో కాలేజీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. సెక్రెటరీ మానవ నాగేశ్వరావు మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమాదేవి, రిసోర్స్ పర్సన్ యజ్ఞ నారాయణ ఎం రాజేష్ పాలకమండలి పాల్గొన్నారు.

# సామూహికంగా వందేమాతర గీతాలాపన చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని అందరూ ప్రభుత్వ అధికారులు, ప్రజలను, విద్యార్థులను కలుపుకొని ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో 150 వ సంవత్సర వందేమాతర గీతాలాపనను శుక్రవారం 10 గంటలకల్లా అందరూ తప్పక చేయాలని స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం గురువారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పొదుపు సంఘాల సభ్యులు, షాపుల యజమానులు, ప్రజలు, అన్ని రకాల వర్గాలకు చెందిన వారు సామూ హికంగా బహిరంగ ప్రదేశాలకు చేరి అక్కడ వందేమాతరం గీతాలాపన చేయాలని తెలియజేశారు. వందేమాతర గీతం ఏర్పాటు చేయబడి 150 సంవత్సరాలైన సందర్భంగా ప్రభుత్వం భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అందులో భాగంగానే శుక్రవారం ఉదయం అన్ని గ్రామాలలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్ని మండల శాఖ అధికారులకు సిబ్బందికి సర్కులర్ జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు. మండలంలోని అందరూ ప్రభుత్వ అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## విష్ణుస్వరూప్ ప్రథమ వర్ధంతిలో కదిరి బాబురావు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అల్లుడు మాజీ మంత్రి ఎమ్మెల్సీ చెన్నం శెట్టి రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం కడప పట్టణంలోని సాయి శ్రీనివాస గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని విష్ణు స్వరూప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో రక్షితఫార్మసీ అధినేత చందన రామేశ్వరావు, ప్రముఖ పారిశ్రా మిక వేత్త టి.గిరిధర్ రెడ్డి, అడ్వెకేట్ మహేందర్ రెడ్డి, కదిరి ప్రకాశ్ రావు, కదిరి పిచ్చయ్య, కదిరి రమణయ్య, నున్నా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా ఒకరికి గాయాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అద్దంకి దర్శి ఆర్ అండ్ బి రోడ్‌లో లారీ బోల్తా పడి ఒకరికి గాయాలైన సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. నల్గొండ నుండి సిమెంట్ లోడుతో కనిగిరి కి బయలుదేరింది పోలవరం క్రాస్ రోడ్ సమీపానగల చాపల చెరువు వద్దకు రాగానే అదుపుతప్పి వాగులో పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ నరసింహారావుకు గాయాలయ్యాయి. 108 సిబ్బంది, ఈఎంటి వెంకట్రావు, పైలెట్ బ్రహ్మారెడ్డి ప్రథమ చికిత్స చేసి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## అరివేముల లైన్ విద్యుత్ నిలిపివేత

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: అరివేముల ఫీడర్ 11కెవి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ పంపిణీ నిలుపుదల చేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఇ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అరివేముల ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని ఏఇ వినియోగదారులకు సూచించారు.

## ముప్పాళ్ళపాడు సంగమేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలో మూడు వాగుల కూడలి యందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ బాల బాలత్రిపుర సుందరి సంగమేశ్వర ఆలయంలో బుధవారం కార్తీకపౌర్ణమి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు శివ స్వాములు అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పోసరాజు సుబ్రహ్మణ్య శర్మ, స్వామివారికి దీప నైవేద్యాలతో ప్రత్యేక మంగళ హారతులు సమర్పించారు. హనుమంతునిపాడు మండలం వెలిగండ్ల కనిగిరి నుంచి భక్తులు భారీగా తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు శివలింగానికి పాలు, జలాభిషేకాలు చేస్తూ భక్తిని చాటుకున్నారు. అనంతరం సాయంత్రం సమయంలో దేవాలయంలో కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం, అఖండ జ్యోతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయికి అర్హత పొందిన కొమరోలు విద్యార్థులు





కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్‌లో అండర్ 14, 17 విభాగాలలో ఒంగోలులోని పివిఆర్ బాయ్స్ హై స్కూల్‌లో జరిగిన ఎస్జీఎఫ్ ఎంపిక ప్రక్రియలో కొమరోలు మండలానికి చెందిన పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి వివిధ స్థానాలను పొంది రాష్ట్రస్థాయి ఎంపికకు అర్హతను సాధించారు. ఈ సందర్భంగా రాజుపాలెం కేజీబీవీ పాఠశాలకు చెందిన ఎన్ అమూల్య, పి.జెస్సీ, డివి మల్లేశ్వరి, ఏ.నందిని, ఎస్కే ఆశలు డిస్కస్ త్రో, జావలిన్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. అలాగే కొమరోలులోని నరేష్ రెడ్డి పాఠశాలకు చెందిన ఎం.ప్రణవి 600 మీటర్స్ రన్నింగ్లో ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.రేణుక షాట్ పుట్‌లో ప్రథమ స్థానాన్ని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఉత్తమ స్థానాలను పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు అందరూ కూడా ఈనెల 8, 9 తేదీలలో శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్నట్లు తెలియజేస్తూ, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, యాజమాన్యం అభినందించారు.

# సంగమేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలో మూడు వాగుల కూడలి యందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ బాల బాలత్రిపుర సుందరి సంగమేశ్వర ఆలయంలో బుధవారం కార్తీకపౌర్ణమి పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు శివ స్వాములు అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ, స్వామివారికి దీప నైవేద్యాలతో ప్రత్యేక మంగళ హారతులు సమర్పించారు. హనుమంతునిపాడు మండలం వెలిగండ్ల కనిగిరి నుంచి భక్తులు భారీగా తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించి పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు శివలింగానికి పాలు, జలాభిషేకాలు చేస్తూ భక్తిని చాటుకున్నారు. అనంతరం సాయంత్రం సమయంలో దేవాలయంలో కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం, అఖండ జ్యోతి పూజా కార్యక్రమం నిర్వహించారు.

# సచిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆవుల సంజీవరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్:ఏపీ ఆర్ గ్రూప్స్ డైరెక్టర్ ఆవుల సంజీవరెడ్డి గురువారం ముంబాయిలో భారత జట్టు మాజీ కెప్టెన్ సచిన్ టెండూల్కర్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచిన్ టెండుల్కర్ కు ఆవుల సంజీవరెడ్డి పూల బొకే అందించి ఆప్యాయంగా కొద్దిసేపు మాట్లాడారు.

# నేర నియంత్రణ పై ప్రత్యేక చర్యలు: సీఐ

దర్శి మేజర్ న్యూస్. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్. ఐ లతో క్రైమ్ మీటింగ్ సీఐ వై. రామారావు గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నెలలో నమోదైన కేసులు, విచారణల పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష చేశారు. అదేవిధంగా రోడ్ ప్రమాదాల నివారణ, మహిళల భద్రత, నేర నియంత్రణ చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. సీఐ మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు డ్రంక్ %డ% డ్రైవ్, ఓవర్ స్పీడ్, నో హెల్మెట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్కూల్/కాలేజీ పరిసరాల్లో ఆకతాయిలు మీద నిఘా ఉంచాలని, అలాగే రాత్రి పూట గస్తీ ముమ్మరం చేసి దొంగతనాలు జరుగకుండా అనుమానితులను తనిఖీ చేయాలని, మహిళల భద్రత కోసం డయల్ 100,112 కాల్ లకు వెంటనే స్పందించి సమర్థంగా మహిళల భద్రత కు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం: ఎమ్మెల్యే ఇంటూరి

**గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం**

**మహిళలు కోలుకొని ఇంటికి వెళ్లే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం**

**ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి**



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం తెలిపారు.రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్‌ను చూసేందుకు వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురై ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటప డ్డారని జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధి తులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రమాదంపై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యం

**మండల టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఉగ్ర**





సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీతనంగా సేవలు అందిస్తూ అభివృద్ధి,ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని సిఎస్ పురం మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం సిఎస్ పురం మండల నూతన టిడిపి కార్యాలయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక చెరువుకట్ట నుండి డిజె శబ్దాలు, బాణసంచా పేలుళ్ల టిడిపి శ్రేణులు ఆనందోత్సాహాలతో పూలవర్షం కురిపించి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి కార్యాలయం టిడిపి శ్రేణులు హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించి అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నట్లు అదేవిధంగా సిఎస్ పురం మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించి సిఎస్ పురం పట్టణం గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించినట్లు అందులో భాగంగా బస్టాండు ఆధునీకరణ, సిమెంట్ రహదారుల నిర్మాణంకు ప్రత్యేక నిధులు ముందుగా కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు సమన్వయంగా ఉండి టిడిపి అభివృద్ధి నిరంతరం కృషిచేయాలని ప్రజాసమస్యలను తనదృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు టిడిపిని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాష్ట్రప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, బోయళ్ల నారాయణరెడ్డి, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, బత్తుల రవణయ్య(సర్పంచ్), కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), ముప్పాళ్ల నరసింహరాజు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకట కొండయ్య, లాయర్ శ్రీను, బత్తుల వెంకటాద్రి, చావా సుబ్బయ్య, పావలి తిరపతయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, దాసరి మల్లికార్జున, కె.యేసురత్నం, ఆవుల వెంకటేశ్వర్లు, పి.ఖాజా, షేక్ రజ్జాబ్ బ్రదర్స్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం:ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, ఒమేగా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎంతో ఖర్చుతో కూడిన మామోగ్రఫి, పాప్స్ మెయర్ టెస్టులను ప్రత్యేక వాహనం తీసుకవచ్చి సేవలు అందించడం అభినందనీయమ న్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రాజీవ్ మోహన్, శుభశ్రీ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని నయం చేయవచ్చునని తెలిపారు. క్యాన్సర్ పరీక్షలలో నిర్ధారణ అయిన వారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో 64 మందికి పాప్స్ మెయర్ పరీక్షలు, 52 మందికి మామోగ్రఫి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్, ఎస్.ప్రభాకర్, రామారావు, టీడీపి నాయకులు పాల్గొన్నారు.